# అపశ్రుతి

## వేల్పుల నరసింహారావు

ఎండాకాలం .... .... .... .... ....

శలవులకు ఇంటికి వెళుతున్న నాకు చెప్ప లేనంత సంతోషం కలిగింది.

చదివి చదివి అలసి సొలసి పోయినా మామనస్సులకు కొంత ఊరట కలిగించ టానికి కాబోలు ఫిఫ్త్ సెప్టెంబర్ కాగానే మా యూనివర్శిటీలో శలవులను డిక్లేర్ చేశారు.

ఇంచుమించుగా ఒక సంవత్సరం తర్వాత రోజులు అనంతరం మళ్ళీ స్వంత ఊరు కొత్తగూడెంకు బయలుదేరుతున్నందుకు నా ఆనందానికి అవధులులేవు.

ఉన్న నాలుగుజతలు ఎయిర్ బ్యాగ్‌లో సర్దుకుని మిత్రులకు గుడ్‌బై చెప్పి హాస్టల్ కాంపస్ నుండి బయట పడ్డాను. ఫ్లాట్‌ఫాం మీద కృష్ణా ఆగి ఉంది. టికెట్ తీసుకుని జనరల్ కంపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించాను.



అదృష్టవశాత్తు ఓ సింగిల్ సీట్ ఖాళీగా కని పించింది. హుషారుగా వెళ్ళి చేతిలో బ్యాగ్ ను హాంగర్‌కు తగిలించి అక్కడ కూల బడ్డాను.

ప్రయాణీకులు తమతమ లగేజీలతో హడా వుడిగా కంపార్టుమెంట్‌లోకి ఎక్కుతున్నారు అటూ ఇటూ తిరుగుతున్నారు. ముసలి ముత కల ఉరుకులు పరుగులతో వ్యాపారస్తుల ఛాయ్,ఛాయ్, కేలా కేలా, ఇడ్లీ వడా-వడా ఇడ్లీ అనే అరుపులు కేకలతో ఆ ప్రదేశం అంతా కోలాహలంగా ఉంది.

ఎనౌన్స్‌మెంట్‌లో కృష్ణా బయలుదేరు టకు సిద్ధముగా ఉన్నది అని వినిపించింది కాసేపట్లోనే. ఫ్లాట్‌ఫాంకు వీడ్కోలు చెప్పి విడువలేక విడువలేక విడిచి వెళుతున్నట్లు బయలు దేరింది కృష్ణా. సికింద్రాబాద్ స్టేషన్‌తో సహా సిటీ అంతా వెనక్కి పరు గెడుతున్నట్లు కనిపించ సాగింది.

కళ్ళు మూసుకున్నాను.

నాలో తియ్యని స్మృతులు. రెక్కలు తొడిగి కళ్ళ ముందు తారట్లాడుతున్నాయి.

ఇల్లు చేరంగానే-

"అన్నయ్యా" అంటూ ఎదురొచ్చే ఇద్దరు చిట్టి చెల్లెళ్ళ సంతోషం "హాస్టల్లో తిండికి ఎంతచిక్కి పోయాడో చూడండీ" అంటూ మాతృత్వం కురిపించే అమ్మ అనురాగం. చూస్తూ ఉండు వాడు నా బిడ్డ ఎంత గొప్ప వాడవుతాడోచూడు. అనే సంతృప్తి నిండిన కళ్ళతో చూసే నాన్న చూపు. నన్ను చూడ గానే మొగ్గలా ముడుచుకుపోయే కన్నెమర దలులో సిగ్గు దొంతరులు. "ఏరా రామం నీ చదువెప్పుడై పోతుంది. నువ్వో ఆఫీసర్‌వైతే మా కింత భుక్తి కల్పిస్తావన్న ఆశతోఉన్నాం

రా మేమంతా అని హాస్యమాడే మిత్రుల పరిహాసాలు అబ్బా .... ఎంతటి ప్రేమామృతాలు అవి నాలో కోటి గొంతులు కోటి రాగాలతో ఆలాపిస్తున్నట్లు ....

అకస్మాత్తుగా నా దృష్టి అటు పడింది.

అక్కడ .... ....

ఎవరో అతను నీలి రంగు కళ్ళజోడు పెట్టుకుని అదే కలర్ సూట్‌లో చిన్నపాటి సినిమా హీరోలా హుందాగా ఉన్నాడు అక్కడున్న ఆ పడుచును సీటుకోసం అడుగుతున్నాడు. ఆమె అటు చివరకు కిటికీకి దగ్గరగా జరిగి అతనికి సీటిచ్చింది. అతను కూర్చుని "మీది వైజాగా?" అడిగాడు "అవును" నవ్వుతూ జవాబిచ్చింది ఆమె.

"మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుగుర్తు? కళ్ళజోడును నుదురుపైకి జరిపి అన్నాడు

"ఎక్కడ?" సందేహం వెలిబుచ్చింది.

"అదే గుర్తురావటంలేదు" అతనునవ్వాడు

"ఏవరున్నారక్కడ? " మళ్ళి ప్రశ్నించాడతను.

సిగ్గు అడ్డమొచ్చింది కాబోలు ఓ మారు అటు చూసి జవాబు చెప్పకుండా ఊరుకుంది.

ఒక్కరే వెళుతున్నారా?" మళ్ళి ప్రశ్నించాడతను.

"అవును" ఇబ్బందిగా ఫీలయ్యింది.

నేనూ ఒక్కడినే ప్రయాణిస్తున్నాను. ఇంకా పెళ్ళికాలేదు షిప్‌యార్డులో ఉద్యోగం.

"వైజాగ్‌లో మీదేఏరియా?"

ఆ అమ్మాయి ముఖం ఆముదం త్రాగినట్లుగా మారింది ఆమె నుండి జవాబు రాలేదు. కానీ తరచూ ఏదో ఒకటి అడుగుతూనే ఉన్నాడు ఇబ్బందిగా ఫీలవుతూ



అదపా దదపా చెపుతూనే ఉంది. మేమున్న ఆ సర్కిల్‌లో నిశ్శబ్దం చోటుచేసుకుంది. అందరిచూపులు అటువైపే ఉన్నాయి. పాపం ఆ అమ్మాయి దీనంగా జాలిగా అర్థింపుగా అందరివైపు చూస్తుందికానీ ఒక్కరూ పట్టించు కోవటంలేదు.

వాళ్ళిద్దరి మధ్యన కొంతఖాళీ ఉంది ఆ ఖాళీని అలాగే ఉంచడం ఇష్టం లేక ఓ ఐదేళ్ళ పాప ఎదురుగా ఉన్న సీట్లో తండ్రి ఒళ్ళోనుంచి లేచి వచ్చి ఆ స్థానాన్ని భర్తీ చేసింది నవ్వొచ్చింది నాకు.

ఎన్ని జరిగినా తనకేమి పట్టనట్లు పరుగెడుతూనే ఉంది మే మున్న కృష్ణా.

ఆ అమ్మాయికి సుమారు ఇరవయి సంవత్సరాలుండొచ్చు. కొత్తగా పెళ్ళయినట్లుంది అత్త వారింటికి వెళుతుందేమో. ఓ చిన్న సూట్‌కేస్‌తో సికింద్రాబాద్‌లో ఎక్కినట్లు గుర్తు. జుగుప్స కలిగించే అతని ప్రవర్తనలో ఏదో స్వార్థం ఉందనిపించింది. మకరందాన్ని ఆస్వాదించే తుమ్మెదలా ఉంది అతని చూపు.

అతడిని మందలించాలనుకున్నాను కానీ-

కాజీపేటలో కృష్ణా ఆగింది. నెమ్మదిగా కంపార్టుమెంట్ నుండి కిందకు దిగి క్యాంటీన్ కోసం వెదికాను అల్లంతదూరాన ఉంది బరువుగా అడుగు లేసుకుంటూ అక్కడకు చేరుకున్నాను. జనాన్ని తప్పుకుంటూ లోనికి ప్రవేశించి "టీ"కి ఆర్డరిచ్చి పక్కకు వచ్చి నిలబడ్డాను. అతను టీ అందించాడు.

❊ ❊ ❊

టీ సిప్ చేస్తున్నానే కానీ నా మనసంతా "ఆమె" పైనే ఉంది. ఆమెకు రక్షణ కల్పించే నిమిత్తం ఓ మెరుగైన కోసం బుర్రకు పనిపెట్టించాను. బుర్రవేడెక్కుతోంది. అంత వరకు నా మదిలో ఉన్న సంఘర్షణ వల్ల నరాలు పటుత్వం తప్పినట్లయి తల పగిలి పోతుంది. కాబోయే లాయర్ని ఆమెకు రక్షణ కల్పించలేక పోతున్నందుకు సిగ్గుగా ఉంది. ఈ విషయం పోలీసులకు రిపోర్ట్ ఇస్తే సరిపోతుంది, కానీ నలుగురిలో పడితే ఆ అమ్మాయి తాలూకు పరువు ప్రతిష్టలు బజారులో ఉంచినట్లవుతుందేమో!

"హల్లో"

ఉలిక్కిపడి అటు చూశాను.

అతనే నవ్వుతూ నా ఎదురుగా నిలబడి ఉన్నాడు. పైకి పెద్ద మనుషుల్లా కనిపిస్తూ రోమియో వేషాలూ వేస్తున్నాను. పిడికిలి

దిగుసుకుంది. స్కౌండ్రల్‌ను తన్ని-పడెయ్యా లన్నంతకోపం వచ్చింది. బలవంతంగా నిగ్రహించుకున్నాను. ఇలాంటి విషయాలు నిదానంగానే పరిష్కరించాలి.

"వాట్" అన్నాను టీ కప్పు కౌంటర్ పైన పెడ్తూ.

"మీరు ఖమ్మంకదూ"

ఆశ్చర్యపోయాను, అంత ఖచ్చితంగా చెప్పినందుకు. నేను టికెట్ తీసుకున్నది ఖమ్మం వరకే. అక్కడి నుండి కొత్త గూడెంకు బస్‌లో వెళ్ళాలి. బహుశా నేను టికెట్ తీసుకున్నప్పుడు చూసాడేమో!

"అవును ఎలా తెలుసు?"

"అంతా మా గురువుగారి మహిమ" బొమ్మలెగరేస్తూ చెప్పాడతను.

"ఎవరా గురువు?"

"శ్రీకమలాకుసుమంగారని, విదేశాల్లో ఉంటారు."

"ఆడా? మగా?"

"భలేవారే మగవారండీ" అదోలా నవ్వాడు

"అయితే అందరి వివరాలు తెలుసుకోవ టమే మీ పనా?"

"అఫ్‌కోర్స్ జస్ట్ ఫర్ ఎంటర్‌టైన్‌మెంట్"

"ఒంటరిగా ఉన్న అమ్మాయిలను అల్లరి పెట్టడంకూడా వినోదం కోసమేనా?"

"ఎవరన్నారలా?"

అతని నుదురు ముడి పడింది.

"ఇంకా వేరే చెప్పాలా?"

"నాకు తెలుసు మీరు ఎవరిగురించి అం టున్నారో. అవునూ ఆ-అమ్మాయి మీకు తెలుసా?"

"ఏ అమ్మాయి?" తెలియనట్లడిగాను.

"ఇందాక మీరు ఎవరి గురించడిగారు?" అదోలా నవ్వాడు.

నేనే

"మీఇంట్లో ఖాళీబీరుసీసాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి, మీవారు బాగ తాగుతారనుకుంటాను" అంది వనజ గిరజతో.

"ఛ....ఛ....మావారు అసలేతాగరు" చెప్పింది గిరజ

"మరెవరు తాగుతారు"

"నేనే"

జాకీర్ హుసేన్
(డోర్నకల్)

తెరచాటు సాహసం వ్యర్థం అనిపించింది సూటిగానే అడగాలనుకున్నాను.

"తెలుసని చెపుతే తోక జాడిస్తారనుకుంటా రెట్టించా.

"కాదు జాలి"

"వాట్"

"అవును ఇటు చూడండి"


ఓ స్లిప్పిచ్చాడు గాభరాగా దాన్నందుకుని చూసా

మీలా ధైర్యంచేసే వారంటే నాకు ఇష్టం మీకిష్టమైతే మీరెక్కడకు రమ్మన్నా వస్తాను

ఇట్లు
ప్రేమతో
చందన

స్టన్ అయ్యాను. ఇదిఆఅమ్మాయేవ్రాసిం దన్న నమ్మకమేమిటి? అది చదివిన నాకు నమ్మబుద్ధి కాలేదు. అతనే కావాలని అలా పుట్టించి ఉండొచ్చుకదా? అదే అన్నానతనితో

"మీకు నమ్మకం కలగాలంటే ఓ పని చేయండి మీచేతితోనే ఈ స్లిప్‌పైన వెనుక "డోర్నకల్‌లో దిగిపోదాం" అని వ్రాయండి తీసుకుంటుందో తిరస్కరిస్తుందో చూసీ చూడ నట్లు గమనించండి" అన్నాడు.




"నాచేత్తో వ్రాయడమా? అతను చెప్పే దాంట్లో ఏదో కుతంత్రం ఉందనిపించింది

"నేను వ్రాయను అదేదో మీరే చేయండి" అన్నాను.

"అలాగే" అని అతనన్నట్లుగా వ్రాసి నాకు చూపించాడు.

బెల్ మ్రోగింది.

క్యాంటిన్‌లోకి డబ్బులిచ్చికంపార్టుమెంటు లోకి ఎక్కి కూర్చున్నాము. కృష్ణా కదిలింది

ఆమె యిలాంటిదా? నాలో ఏదో మూల దాగిఉన్న అనుమానం పెనుభూతమై పట్టిపీడించసాగింది. అతను అంత గ్యారంటీగా చెపుతుంటే ఎందుకు నిజం కాకూడదు? నా గుండెల్లో ఆవేదనగా ఉంది. అయినా ఆ అమ్మాయి నాకేమవుతుందని. ఏది ఏమయినా ఓపిక పడితే అదే తెలుస్తుంది కదా! నెమ్మది పడ్డాను.

ఐదు నిమిషాలు గడిచింతర్వాత

ఒక్కసారిగా అదిరిపొయ్యాను. అతను ఆమెకు ఆ స్లిప్ ఇచ్చాడు. ఆమె దాన్ని చదువుకొని చిన్నగా దానిపై ముద్దు పెట్టుకుని తన హ్యాండ్ బ్యాగ్‌లో వేసుకుంది.

ఛీ....ఛీ....ఆమె అలాంటిదేనని తెలిసేసరికి అసహ్యం వేసింది. ఆమెకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశంతో అనవసరంగా ఆమె గురించి ఆలోచిస్తూ మనస్సునంతా పాడుచేసుకున్నందుకు నాపైనాకే జాలేసింది. ఇంక వాళ్ళగురించి ఆలోచించటం వేస్ట్. బ్యాగ్‌లో నుండి దినపత్రికతీసి చూడసాగాను

బయట సన్నగా వర్షం మొదలయ్యింది. కిటికీనుండి వానతుంపరలు లోనికివస్తున్నాయి ప్రక్కనేఉన్న పంటపొలాలనుండి వచ్చే చల్లని గాలులు గిలిగింతలు పెడుతున్నట్లుయి మనస్సుకి కొంత ఉపశమనం కలిగింది.

వార్తల్లో విశేషాలు నిల్. యాక్సిడెంట్లు హత్యలు, దోపిడీలు, రాజకీయాలు, సినిమాలు ఇంతే. ఇవి రోజూ చూస్తున్నవే.

పత్రిక మడిచి బ్యాగ్‌లో సర్దికూర్చున్నాను

డోర్నకల్ వచ్చింది.

కొందరు దిగుతున్నారు. వాళ్ళతోపాటు తనూ దిగాడు. ఆవెనకే ఆమె దిగింది. వాళ్ళ ప్రాబ్లమ్ సాల్వ్ అయినందుకు విజయగర్వం తో కాబోలు నావైపు ఓ మాదిరిగా చూసి వెళ్ళిపోయాడు.

వాళ్ళు వెళ్ళింతర్వాత నా ఆలోచనలకు ఫుల్‌స్టాప్ పడింది.

ఆతర్వాత

రైల్వేవారి సమర్థతవల్లో లేక అసమర్థత వల్లో ఓ పదినిమిషాల ఆలస్యంతో కృష్ణా కదలబోతుండగా

టప్‌మన్న శబ్దంతో ఏదో పొట్లంలాంటిది మోకాలికి తగిలి క్రిందపడింది. అది వచ్చిన దిక్కు చూశాను ప్లాట్‌ఫాంమీద ఉన్న ఆమె చేయెత్తి నమస్కరిస్తూ జనంలో కలిసిపోయింది.

బహుశా తను ఓ వ్యభిచారి కావచ్చు. ఆకలికోసం పరిస్థితుల ప్రభావాలకు లొంగిపోయి ఇలా చేస్తుంది కాబోలు.

కృష్ణా వేగాన్నందుకుంది.

క్రిందకు వంగి పొట్లంతీసి విప్పిచూసాను

అన్నయ్యా

మిమ్మల్ని అన్నయ్యా అని సంబోధిస్తున్నందుకు ఏమీ అనుకోరు కదూ నా కోసం మీరు తీసుకున్న రిస్కు పడిన వేదనను కళ్ళారా చూసామకనుక ఈలేఖ వ్రాయకుండా ఉండలేకపోతున్నాను.

"అతను ఓ అపరిచిత వ్యక్తి అని మీరు అనుకుంటున్నారు కదూ కానీ కాదన్నయ్యా అతను ఎవరో కాదు కాదు అతను మావారు నన్ను కట్టుకున్న ఓ మగ మహరాజు అతనికి ఇలా నాటకమాడడం ఎదుటివారి మనస్సు నొప్పించడం ఓ సరదా తన గొప్పతనాన్ని చాటుకోవడంలో ఓగర్వం. తన ఆనందం కోసం. ఆసరదాకోసం నన్నుకూడా బలవంతంగా నటింపచేస్తారు. కాదూ కూడదంటే. ఆయన ఆజ్ఞను తిరస్కరించిన నేరానికి ఆతరువాత ఎన్నో....ఎన్నో రకాలుగా హింసిస్తారు. అసలే బీద కుటుంబంలో పుట్టిన నాకు మరో దారి లేదు. బ్రతుకుమీదకూడా తీపిలేదు. కానీ ఒక్కగానొక్క కూతురునైనందుకు ఎన్నో ఆశలు పెట్టుకుని వాళ్ళు అడిగినవన్నీ ఇచ్చి పెళ్ళిచేసి పంపించిన ఆకన్నవారికి నన్నుకన్న పాపానికి కడుపు కోతపెట్టినట్లవుతుందికదూ

ఉన్నవారికి ప్రియంకాలేకకన్నవారికిబరువుకాలేక ఎప్పటికయినా తనంతట తానుగాఆయనే మారకపోతారా అనేరవంత ఆశతోనే బ్రతుకుతున్నాను.


మాది వైజాగ్‌కాదు ఇక్కడకు దగ్గరలో ఉన్న ఓ పల్లెటూరు. అటువైపు వెళ్ళే బస్ పన్నెండింటివరకు లేదు అప్పటివరకు ఈ స్టేషన్‌లోనే గడపాలి. ఆయన ఇప్పుడే వస్తానంటూ తన స్నేహితునింటికి వెళతాననిచెప్పి బయటికెళ్ళారు. దొరికిన ఈ సమయాన్ని వృధాపర్చలేకమీకీనిజంతెలిస్తేనేను "అలాంటి" దానిని కాను అని మీకు నమ్మకం కలిగితే. కొంతయినా మీ మనస్సు కుదుటపడుతుందని మీకూ నాకూ అదో తృప్తి మిగులుతుందనీ

కన్నీళ్ళతో

చెల్లికాని ఈ చెల్లి

చందన

## సంకెళ్లు



ఈ సమాజపు సంకెళ్ళలో
ఏమీ తెలియని న్యాయం బంది.
ప్రపంచం అనే ఉరితాడులో
అమాయకులబలి
అన్యాయపు ఇష్టారాజ్యంలో
సామాన్యుల గతి?
చెపితే తీరదు. వింటే తరగదు
ఈ లోకమనే వనంలో
అవినీతిదే పెత్తనం.
ఏరివేయాలి యువత అవిత్తనం!

కూకట్ల పద్మజాచౌదరి

పూర్తిగా చదివిన నాకళ్ళల్లో నీళ్ళు నిలిచాయి. ఆమెను తప్పుగా అర్థం చేసుకున్నందుకు నన్ను నేనే నిందించుకున్నాను. నిండా ఇరవయి సంవత్సరాలు నిండని ఆపడుచు గుండెలో ఇంతటి విషాదముందా: నమ్మలేకపోయాను ఉడుకు రక్తాన్ని అణచుకొని సహనంతో సర్దుకుపోతున్న ఆస్త్రీమూర్తికి చేతులెత్తి నమస్కరించాలనిపించింది.

చదువుకున్నవాడిలా సంస్కారవంతుడిలా కనిపిస్తున్న అతనికి ఇది అజ్ఞానమో అహంభావమో తెలియదు కానీ ప్రస్తుతం వారి జీవన రాగంలో పలుకుతున్నది ఓ "అపశృతి" అనిపించింది.

ఇష్టం పట్టనట్టు కృష్ణా వేగంగా తన గమ్యంవైపు దూసుకుపోసాగింది.

## మన కోసం కాదు

నా ఆశల పల్లకిని
గుండె బుజం మీద
మోసుకుంటూ పోతున్నాను,
నాఆశయాల పల్లకిని
కలలలోకంలో
ఊదుకుంటూ నడుస్తున్నాను,
ఈ ప్రయాణంలో ఎంతఆనందం:
ఈ భారవహనంలో ఎంతఅందం,
నడుస్తున్న ఈ ఎడారి తరిగి తరిగి
కురుస్తున్న అంధకారం తొలగి
ఒయాసిస్సు గట్టు మీద
ఖర్జూరపు చెట్టు మీద
ఇనబింబం కనబడి తీరుతుంది,
సిగ్గొంతుక వినబడి పాడుతుంది,
ఇసుక తుఫాను రాకాసులు
ఇంకాసేపటికి శమిస్తాయి
నిప్పు వెదికే తీవ్రమైన నాకళ్ళు
హిమపాత యవనికల్ని చీలుస్తాయి
దూరం తగ్గి, భారం ఒగ్గి, తీరం దగ్గరౌతుంది
అప్పుడు—
నా కోసం నిరీక్షించే నువ్వు ఎదురవస్తావు,
నాఆశల పల్లకీని ఆశయాల పల్లకిని
గుండెలకి హత్తుకుంటావు,
స్పృశిస్తావు చుంబిస్తావు,
ఆశల సాఫల్యాలపీయూషాన్ని
నువ్వు నేనూ
అంతరంగాల్లోకి ఒంచుకొని
ఆనందపు నిషాలో హాయిగా.... ....
మరో ఉషోదయంలో తీయగా.... ....
మన కోసం కాదు.... ....
మన సంతతి సంతతి కోసం
భవిష్యత్తు సంగతి కోసం.... ....

నాగభైరవ కోటేశ్వరరావు

